19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 23 మార్చి 2025 పేజీలు : 8


## ప్రతి నియోజకవర్గంలో మినీ ఇండస్ట్రియల్ పార్కు

◆రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 22 :** తెలంగాణలోని ప్రతి నియోజకవర్గంలో మినీ ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ తొలి దశలో 20 నియోజకవర్గాల్లో మినీ ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ మినీ ఇండస్ట్రియల్ పార్కుల్లో మహిళా పారిశ్రామికవేత్తలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పారిశ్రామిక విధానం సరిగ్గా లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పారిశ్రామిక విధానంలో మార్పులు తీసుకురావడం జరిగిందని అది స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. మా యొక్క పోటీ పక్క రాష్ట్రాలతో కాదు అంతర్జాతీయ నగరాలతో మాత్రమే పోటీ పడుతున్నామని అన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే మా కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

## భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు

◆జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 22 :** కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి చిన్న హనుమాన్ జయంతి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శనివారం జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి చిన్న హనుమాన్ జయంతి బ్రహ్మోత్సవాలు సందర్భంగా సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అధికారులతో సమీక్షించి ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఏప్రిల్ 11 నుండి 13 వరకు జరిగే చిన్న హనుమాన్ జయంతి ఏర్పాట్లు పై కలెక్టర్ స్వయంగా అధికారులతో కలిసి భక్తులకు స్నానమాచరించే పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు ఇబ్బంది కలగకుండా లైట్స్, చలవ పందిర్లు ఏర్పాటు చేయాలన్నారు. త్రాగునీరు, మొబైల్ టాయిలెట్స్ , ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఆలయ ప్రాంగణం ఆలయ పరిసరాలలో నిత్యం శానిటేషన్ నిర్వహించాలని తెలిపారు. భక్తులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు లను సిద్ధం చేయాలని ఆయా శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంజి ల్లా ఎస్పీ అశోక్ కుమార్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డిపిఓ మదన్ మోహన్, డీఎస్పీ రఘుచందర్, సీఐ నీలం రవి, ఎస్ఐ నరేష్, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు టెంపుల్ ఈఓ, మిషన్ భగీరథ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## గంజాయి విక్రయిస్తున్న యువకుడి అరెస్టు

◆300 గ్రాముల గంజాయి, బైక్ స్వాధీనం

◆వివరాలు వెల్లడించిన మెట్‌పల్లి సీఐ నిరంజన్ రెడ్డి




**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 22 :** గంజాయి విక్రయిస్తున్న యువకుడి అదుపులోకి తీసుకొని రిమాండ్కు తరలించినట్లు మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. శనివారం మెట్ పల్లి పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడిపల్లి గ్రామ శివారులో ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ తమ సిబ్బందితో కలసి వాహనాల తనిఖీలు చేస్తున్న క్రమంలో పోలీసులను చూసి ఓ యువకుడు పారిపోవడానికి ప్రయత్నించగా అతనిని పట్టుకొని విచారించామన్నారు. నిందితుని వద్ద 300 గ్రాముల గంజాయి, ఒ బైక్, ఒ సెల్ఫోన్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితుడైన పోగుల అజయ్ కోరుట్ల పట్టణానికి చెందిన వాడని, మహారాష్ట్రలోని నాందేడ్కు వెళ్లి అక్కడి నుండి తక్కువ ధరకు గంజాయి తీసుకవచ్చి కోరుట్ల, మెట్పల్లి పరిసరా ప్రాంతాల్లో చిన్న చిన్న ప్యాకెట్లలో అధిక ధరకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. నిందితునిపై గతంలో కోరుట్ల పోలీస్ స్టేషన్లో ఓ గంజాయి కేసు నమోదైందని, ఇతర రెండు కేసుల్లో జైలుకు వెళ్లినట్లు తెలిపారు. ఈ కేసులో మరో నిందితుడు పరారీలో ఉన్నాడని, పోగుల అజయ్ను రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అధైర్య పడొద్దు

◆ ప్రభుత్వం అండగా ఉంటుంది

◆ అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి భరోసా



**చురకలు ప్రతి నిధి,కరీంనగర్ మార్చి 22 :** రాష్ట్రంలో వివిధ జిల్లాలలో ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వానకు నష్టపోయిన రైతులు అధైర్య పడోద్దని ప్రభుత్వం ఆదుకుని అండగా ఉంటుందని కాంగ్రెస్ నాయకులు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.. శనివారం కొత్తపల్లి మండల కేంద్రంలో అకాల వర్షానికి నష్టపోయిన మొక్కజొన్న పంటను పరిశీలించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ఉపరితల ఆవర్తన ప్రభావంతో తెలంగాణలో అకాల వర్షం ముంచెత్తి మొక్కజొన్న,మామిడి పంటతో పాటు కూరగాయల పంటలకు సైతం తీవ్ర నష్టం వాటిల్లిందని చాలాచోట్ల వ్యవసాయ మార్కెట్లలో ఆరబోసిన ధాన్యము కొ %శ్రీ%ట్టుకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.. అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని.. పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సకాలంలో పరిహారం అందే విధంగా కృషి చేస్తానని వెల్లడించారు..కొత్తపల్లి మండలంలో 200ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేయబడిందని కొన్నిచోట్ల పంటను రైతులు హా ర్వెస్టింగ్ చేశారని నిన్న కురిసిన అకాల వర్షానికి సుమారు 50 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని స్పష్టం చేశారు.. మొన్నటి వరకు నీటి ఎద్దడితో వరి పంటకు నష్టం వాటిల్లిందని మరో 10 రోజుల్లో చేతికి వచ్చే మొక్కజొన్న పంట ప్రకృతి కన్నెర్ర చేయడంతో గాలివాన బీభత్సానికి మొక్కజొన్న సైతం నేలవాలి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.. కరీంనగర్ నియోజకవర్గంలో నష్టపోయిన పంటలకు అధికారులతో సర్వే చేయించి ప్రభుత్వానికి నివేదిక అందించి నష్టపరిహారం ఇప్పించేందుకు కలెక్టర్ మరియు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని వెల్లడించారు. గత ప్రభుత్వాలు అకాల

2లో

## వైభవంగా ఉగ్రనారసింహుని ఏకాంతోత్సవం



**రామ కిష్టయ్య సంగన భట్ల**

పదమూడు రోజులపాటు నిర్వహించిన బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమమైన కోరిన కోర్కెలు తీర్చే శ్రీలక్ష్మీసమేత ఉగ్రనార సింహుని ఏకాంతోత్సవ వేడుకలు శని వారం రాత్రి నేత్రపర్వంగా జరిగాయి. రాత్రి 9.00 గంటలకు ప్రారంభమై అర్ధ రాత్రి దాటే వరకూ లోక కల్యాణార్థం నిర్వహించిన వరదుడైన ఉగ్ర నారసింహుని ఏకాంతోత్సవంలో ముందుగా ప్రధానాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఇఓ శ్రీనివాస్, కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, సభ్యుల ప్రత్యక్ష పర్యవేక్షణలో సప్తావరణ ప్రత్యేక పూజలు చేశారు. ఉగ్రనారసింహాలయ ప్రాంగణంలోని ధ్వజ స్థంభం వద్ద అలంకృత ఉత్సవ మూర్తులను వేంచేపుచేసి కలశ, విశ్వక్సేన, కర్మణ: పుణ్యాహ వాచనాది కార్యక్రమాలను ఆచరించి, ఉగ్ర నారసింహుని స్తోత్రం చేశారు. దశాబ్దాల క్రితం ఆలయ నిర్మాతలైన పణతుల నారాయణ దీక్షితుల వంశజుల సమక్షంలో, వేదవిదులు రుగ్వేద, యజుర్వేద, సామాధర్వణ చతుర్వేద మంత్రా లను పఠించారు. సంగీతజ్ఞులు సంగీత గానం చేశారు.ప్రముఖ నృత్య కళాకారులు శాస్త్రీయ పద్ధతిలో సంప్రదాయ నృత్యాన్ని ప్రదర్శించారు. దేవస్థాన ఆస్థాన వాద్యకారులు వాద్యగోష్ఠి నిర్వహించారు. చివరగా మౌన ప్రదక్షిణను ఆచరించారు. ఏడు ప్రదక్షిణలు అనంతరం ఉగ్ర నారసిం హుని ఉత్సవ మూర్తులను కుంభ హారతులతో గర్భాలయానికి తీసుకువెళ్లి షోడశోపచార పూజలు జరిపి ఆలయ తూర్పు భాగాన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తాత్కాలిక మనోజ్ఞమైన ఏకాంత మందిరంలో ఊయలలో దేవేరి సహిత స్వామిని పవళింపుచేసి వేద మంత్రాలతో స్వామిని కొలి చారు.రమేశ శర్మ లక్ష్మీ,

2లో

## మృతుని కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేత



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 22 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం జగదేవ్ పేట కు చెందిన నిరుపేద ఎండి నయీం అనారోగ్యంతో ఇటీవలమృతి చెందగా విషయం తెలుసుకున్న తెలంగాణ ఆర్యవైశ్యపేదకుటుంబాలసంక్షేమసంఘం రాష్ట్రఅధ్యక్షుడు సముద్రాల రమేష్ గుప్తా ఆధ్వర్యంలో శనివారంఇండియ న్ మెడికల్అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రముఖ వైద్యులు డి.గురువారెడ్డిసౌజన్యం తో 25 కిలోలబియ్యం, నిత్యావసర సరుకులు రూ.5వేల విలువైన సామాగ్రిని నిరుపేద మృతుని కుటుంబానికి అందజేసి అండగా నిలిచారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యంకల్పిం చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎండి. దస్తగిరి, బిజెపి నాయకులు దేష్ ముఖ్, గుంత నాగయ్య, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బచ్చుల అనిల్, బచ్చుల స్వామి,చెన్న శ్రీనివాస్, బచ్చుల శేఖర్,చిన్నస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన మున్సిపల్ కమిషనర్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 22 :** జగిత్యాల మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన స్పందన శనివారం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా కమిషనర్ స్పందన ఎమ్మెల్యే డా. సంజయ్ కు పుష్పగుచ్చం అందించగా, ఎమ్మెల్యే సంజయ్ కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన కలెక్టర్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 22 :** జగిత్యాల జిల్లాలోని పలు మండలాలలో భారీగా కురిసిన వడగళ్ల వానకు దెబ్బతిన్న పలు మండలాలలో పంటలను శనివారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ధర్మపురి మండలం రాయపట్నం గ్రామంలో వరి పంటలను, వెల్గటూర్ మండలంలోని రాంనూరు గ్రామంలో వరి వరి పంటలను పరిశీలించారు.జగిత్యాల్ రూరల్ మండలంలో లక్ష్మీపూర్ గ్రామం లోని వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి నివేదిక అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డి ఏ ఓ భాస్కర్, ఎంపీడీవో, ఎమ్మార్వో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నేడే, విప్ అడ్లూరి ఆధ్వర్యంలో సీఎంకు అభినందనసభ

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 22 :** బీసీ రిజర్వేషన్ పెంపు,ఎస్సీ వర్గీకరణ బిల్లులు అసెంబ్లీలో ఆమోదింపబడిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అభినందనలు తెలిపేందు కు గాను ధర్మపురి నియోజకవర్గ స్థాయి ఎండపల్లి మండలం రాజారాంపల్లి ఎస్ఆర్ గార్డెన్లో ఆదివారంఉదయం10గంటలకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి కి అభినందన సభ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.నియోజకవర్గ మండలాల ప్రతి గ్రామంనుండి ఎస్సీలు, బీసీలు,కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల ని కోరారు.

# రాజకీయాలు మాని... రైతులను ఆదుకోండి

**-తక్షణమే పంట నష్టంపై అంచనా వేసి నివేదిక ఇవ్వండి**

**-రైతులకు యుద్ధ ప్రాతిపదికన నష్ట పరిహారం అందించండి**

**-కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ 'హాట్' కామెంట్స్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 22 :** డీలిమిటేషన్ పేరుతో చెన్నైలో స్టాలిన్ అధ్యక్షతన జరిగేది దొంగల ముఠా సమావేశమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. "ఆ సమావేశంలో పాల్గొనే పార్టీలు లిక్కర్ దందాతో దొరికినోళ్లే. స్టాలిన్ ప్రభుత్వం కూడా రూ.వెయ్యి కోట్ల లిక్కర్ స్కాంకు పాల్పడింది. ప్రజలు స్టాలిన్ ప్రభుత్వం తో విసిగిపోయారు. తెలంగాణలోనూ అవినీతి పాలన, 6 గ్యారంటీల పేరుతో చేసిన మోసాలవల్ల జనం కాంగ్రెస్ అంటేనే అసహ్యించుకుంటున్నారని చెప్పారు. గత పదేళ్ల పాలనలో చేసిన అవినీతి స్కాంల నుండి తప్పించు కునేందుకే బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ తో కలిసి పనిచేస్తోందన్నారు. రెండు పార్టీలు ఒక్కటేననే విషయం మరోసారి రుజువైందన్నారు. ఆయా పార్టీలన్నీ డీలిమిటేషన్ పేరుతో దక్షిణాదికి అన్యాయం చేస్తున్నారంటూ మోదీ ప్రభుత్వంపై బురదచల్లుతూ స్వార్థ రాజకీయాలు చేస్తున్నాయన్నారు. అసలు డిలిమిటేషన్ పై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదన్నారు. గైడ్ లైన్స్ కూడా రూపొందించిన అంశంపై అవాకులు చవాకులు పేలడం సిగ్గు చేటన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే, ఆప్ పార్టీల తీరు 'ఆలు లేదు..చూలు లేదు..అల్లుడి పేరు సోమలింగం" అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. ఈరోజు కరీంనర్ లోని చామనపల్లిలో బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ చెన్నైలో డీఎంకే ఆధ్వర్యంలో జరుగుతున్న డీలిమిటేషన్ మీటింగ్ తీరును తీవ్ర స్థాయిలో తప్పుపట్టారు. దోచుకున్నది దాచుకోవడానికి, అవినీతి స్కాంల నుండి బయటపడే దానిపైనే చెన్నైలో స్టాలిన్ ఆధ్వర్యంలో సమావేశం జరిగిందని ఎద్దేవా చేశారు. డీలిమి టేషన్ వల్ల దక్షిణాదిలో సీట్లు తగ్గే ప్రసక్తే ఉండదని పార్లమెంట్ లోనే కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా సంజయ్ గుర్తు చేశారు. డీలిమిటేషన్ పై కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదని స్పష్టం చేశారు. గైడ్ లైన్స్ కూడా వెలువడని అంశంపై ఏది పడితే అది మాట్లాడుతూ దక్షిణాదికి అన్యాయం జరుగుతోం దంటూ ప్రాంతీయ విద్వేషాలు రెచ్చ గొట్టాలనుకుంటున్నారని మండిపడ్డారు. ఎవరెన్ని కుట్రలు చేసినా దక్షిణాదిలో వికసించేది కమలమేనని ఉద్ఘాటించారు. తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే గతంలో ఇచ్చిన హామీ మేరకు పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. తాను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పగ్గాలు చేపట్టబోతున్నానంటూ జరుగుతున్న ప్రచారమంతా ఒట్టిదేనని చెప్పారు. "నేను రాష్ట్ర అధ్యక్ష పదవి రేసులో లేను. జాతీయ నాయకత్వం, మోదీగారు నాకు కేంద్ర మంత్రి బాధ్యతలు అప్పగించారు. మీడియా, సోషల్ మీడియాలో జరిగే ప్రచారాన్ని నమొద్దు. రాష్ట్ర అధ్యక్ష పదవిపై జరుగుతున్న ప్రచారమంతా ఒట్టిదే. ఎందుకంటే జాతీయ నాయకత్వం ఇంకా ఏ నిర్ణయమూ తీసుకోలేదు. పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా అమలు చేయడమే క్రమశిక్షణ కలిగిన బీజేపీ కార్యకర్తల పని"అని పేర్కొన్నారు.తాను గతంలోనే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశానని, కార్యకర్తలతో కలిసి అనేక పోరాటాలు చేశానని చెప్పుకొచ్చారు. 8 ఎంపీ, 8 ఎమ్మెల్యే, 3 ఎమ్మెల్సీ సీట్లతో బీజేపీ రాష్ట్రంలో బలంగా ఉందన్నారు. కేసీఆర్ మళ్లీ జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పబోతున్నారంటూ మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను బండి సంజయ్ తనదైన శైలిలో తిప్పికొట్టారు. "మహారాష్ట్ర ఎన్నికల టైంలో ఇట్లనే మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు సంచులు పంపి ఇట్లనే మాట్లాడారు. ఏమైంది. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పుతానని ప్రగల్భాలు పలికిన కేసీఆర్ ఇయాళ ఫాంహౌజ్ లో గడ్డి పీకుతున్నడు. మళ్లీ జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పడం ఇక కల్ల"అని వ్యాఖ్యానించారు.

## ప్రతి నీటి చుక్కనూ ఒడిసిపట్టాలి

**-ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మార్చి 22 :** ప్రతి వర్షం నీటి చుక్కను ఒడిసి పట్టాలని, నీటి వృధాను పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.తిమ్మాపూర్ మండలం లోని ఎల్ ఎం డి కాలనీలో గల మిషన్ భగీరథ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం "ప్రపంచ నీటి దినోత్సవం" నిర్వహించారు.మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో, యూనిసెఫ్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్ర మానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లా డుతూ మానవ మనుగడకు నీటి లభ్యత కోసం వెతకాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని అన్నారు. వర్షాధార నీటిని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైనా ఉందని అన్నారు. మురుగునీరు వెళ్లేందుకు ఇంటిలో పకడ్బందీ ఏర్పాట్లు చేసుకుంటున్నట్టు గానే ప్రతి ఇంట్లో వర్షాధార నీటిని నిల్వ చేసే ఏర్పాట్లు చేసుకోవాలని సూచిం చారు. నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా మరిన్ని చెక్ డ్యాములు, ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన, విలువైన తాగునీరుని సరఫరా చేస్తున్నామని, ఈ నీటిని వృధా చేయరాదని సూచించారు. మిషన్ భగీరథ సిబ్బంది ఎప్పటికప్పుడు గ్రామాల్లో ప్రజల ముందే నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని అన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా అసిస్టెంట్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ తాగు నీటి సరఫరా సజావుగా సాగేలా చూడాలని అన్నారు. మొక్కల సంరక్షణకు చర్యలు చేపట్టాలని సూచించారు.అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ మిషన్ భగీరథ తాగునీటి సరఫరాలో ఎక్కడైనా లోపాలు ఉంటే గుర్తించి సరిచేయాలని అన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులు, సరఫరా చేసే పైపుల నుండి నీరు వృధా కాకుండా చూడాలని, ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎస్.ఇ కే.రాములు. ఇ.ఇలు అంజన్ రావు, రామ్ కుమార్, ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులు అధైర్య పడొద్దు

**మొదటి పేజీ తరువాయి...**వర్షాలకు నష్టపోయిన రైతులను పట్టించుకోలేదని కేవలం పర్యటనలకే పరిమితమై హామీలు ఇచ్చి ముఖం చాటేసారని ఎద్దేవ చేశారు రాబోయే రోజుల్లో రైతులు పండించిన పంటలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.. అకాల వర్షాలతో కౌలు రైతు విలవిలలాడుతున్నాడని ఎకరాకు 25000 కౌలు చెల్లించడంతోపాటు 40,000 వరకు పెట్టుబడి పెట్టి నష్టపోయారని ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని వెల్లడించారు..ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, చింతల శ్రీనివాస్ రెడ్డి , కొత్తపల్లి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు దుబ్బాసి కుమార్ మాజీ ఉప సర్పంచ్ ఎర్రం కనక రెడ్డి కొత్తపల్లి పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జేరిపోతుల వాసు చిట్కూరి బీరయ్య బేతిసుధాకర్ రెడ్డి వెన్నం రజిత రెడ్డి సంధి తిరుపతిరెడ్డి కాశెట్టి శ్రీనివాస్,జిల్లా మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ వెన్నం రజిత రెడ్డి మాడుగుల మమత, శ్రీమతి రెడ్డి,చెప్యాలరాజిరెడ్డి, సిరి శెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఉగ్రనారసింహుని ఏకాంతోత్సవం



**మొదటి పేజీ తరువాయి...**నారసింహులకు పాట పాడారు. అన్నదాన సత్ర వంశపారం పర్య నిర్వాహక బాధ్యులైన పణతుల వంశజులు వేద మూర్తులను, అర్చకులను సత్కరించారు. అశేష భక్తులు, స్థానికులు కార్యక్రమంలో భక్తి శ్రద్ధ లతో భాగస్వాములై ప్రసాదాలు, దైవా శీస్సులను అందుకున్నారు.

# సాంబశివాలయంలో ప్రథమ వార్షికోత్సవ ఉత్సవాలు

**-నేటి మెదలు రెండు రోజుల పాటు ఉత్సవాలు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి(22) :** జగిత్యాల జిల్లా ఇబ్రహిం పట్నం మండలంలోని అమ్మకపెట్ గ్రామంలోని శ్రీ సాంబశివ స్వామి దేవాలయలో ప్రథమ వార్షికోత్సవ వేడుకలు అదివారం ప్రారంభం అవుతున్నాయి. జగద్గురువులు శంకరాచార్య హంపీ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి ఆశీస్సులతో ఉదయం స్వామి వారి కళ్యాణ మహోత్సవం. ఉదయత్పూర్వం 4:30నిలకు సుప్రభాత సేవ, నిత్యారాధన, ఉదయం 5:00 గంలకు మంగళ వాయిద్య పూర్వక గంగా సేకరణ, శ్రీ మహా గణపతి పూజ, గౌరీ పూజా స్వస్తి శ్రీ శివ పుణ్యాహవాచనం రక్షాబంధనం, అంకురార్పణ ధ్వజారోహణం జగద్గురు పంచాచార్య క్షేత్ర పాలక నవగ్రహ సప్తమాతృక చతుర్లింగతో భద్ర మండల ప్రధాన కళశ స్థాపన,మంటప ఆరాధనలు, ఉ 7:30 ని.లకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, ఉ 8:30 నిలకు లక్ష్మీ గణపతి ఆవాహిత మంటప సహిత రుద్ర హెూమములు, ఉ 10:30 నిలకు శ్రీ పార్వతీ సాంబశివ స్వాముల కళ్యాణ మహెూత్సవం జరుగును. అనంతరం బలిహరణ జయాదులు మహాపూర్ణహుతి మహామంగళ హారతి మంత్రపుష్పం కుంభోద్వాసనము, మహా కుంభాభిషేకం మహాదాశీర్వచనం, ఋత్విక్ సన్మానం, తీర్థ ప్రసాద వితరణ జరుగును. మ. 12:00 గం.లకు అన్నప్రసాద కార్యక్రమము కలదు. సా 6:00గం.లకు జగద్గురువులు శంకరాచార్య హంపీ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి దివ్య మంగళ ప్రవచనం, మంగళ ఆశీర్వచనం జరుగును. సా. 7:00 గంటలకు శ్రీ పార్వతీ సమేత సాంబశివ మహా స్వాముల వారి రథోత్సవముజరుగును.వైదిక నిర్వాహకులుగా శివ శ్రీ అంగడి మఠం భువనేశ్వరయ్య, ఆలయ అర్చకులుగా శివశ్రీ జిన్నారపు మణికంఠ స్వామి వ్యవహరిస్తోన్నారు.

# వామ్మో..మాకోద్దు ఇసుక రీచ్..

**-గ్రామ పంచాయతీ వద్ద మహిళల నిరసన**
**-ఇసుక రీచ్‌తో త్రాగునీటి ఎద్దడి ఏర్పడుతుందని ఆందోళన**
**-ఇసుక రీచ్ రద్దు చేసి న్యాయం చేయాలంటూ గ్రామస్తుల నిరసన**





**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 22 :** ప్రభుత్వ ఇసుక రీచ్ ఏర్పాటుతో గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి కాకుండా చుట్టూపక్కల వ్యవసాయ భూములకు సాగునీరు అందక ఇబ్బందులూ ఎదురవుతాయని ఇసుక రిచ్ ను రద్దు చేసి తమకు న్యాయం చేయాలంటూ మెట్ పల్లీ మండలంలోని ఆత్మకూర్ గ్రామాల్లో గ్రామస్తులు మహిళలు శాంతియుతంగా నిరసన తెలుపుతూ శనివారం ఆర్డీఓ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు.ఆత్మకూర్ గ్రామాలోని పెద్దవాగు వద్ద జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మైనింగ్ అధికారులతో కలిసి ఇసుక రిచ్ ఏర్పాటు చేయడంతో గత రెండు రోజుల నుంచి ప్రభుత్వ అనుమతుల మేరకు ట్రాక్టర్ వాహనాల ద్వారా ఇసుకను తీసుకెళ్లగా గ్రామస్తులు ఆందోళనతో పెద్దఎత్తున్న మహిళలతో కలిసి గ్రామ పంచాయతీ ఆవరణలో ప్లాకార్డులతో నిరసనకు దిగారు.ఇసుక రిచ్ ఏర్పాటు చేయడంతో వాగు చుట్టూపక్కల చెరువులు,కుంటలు, బోరుబావులు భూగర్భజలాల పూర్తిగా అడుగంటి వ్యవసాయ పంటపొలాలు కాకుండా వేసవికాలంలో గ్రామ ప్రజలకు త్రాగునీటి సమస్యలు ఎదురవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే పెద్దవాగు పైన ఉన్న రాళ్ళవాగు నుంచి కాకుండా వరదకాలువ నుంచి కూడా ఎలాంటి నీరు రాకపోవడంతో వాటివల్ల తమకు ఎలాంటి ప్రయోజనం లేదని ఇప్పటికైనా సంబధిత అధికారులు స్పందించి ఇసుక రిచ్ రద్దు చేసి తమ గ్రామానికి న్యాయం చేయాలంటూ కోరారు.

# జెమిని ఎన్నికల విధానానికి సిపిఐ వ్యతిరేకం

**-సిపిఐ జాతీయ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**



**చురకలు ప్రతినిధి జగిత్యాల మార్చ్ 22 :** జెమిని ఎన్నికలు నిర్వహణ కేంద్ర ప్రభుత్వ విధానాన్ని కి సిపిఐ వ్యతిరేకమని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి అన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జగిత్యాల జిల్లా కమిటీ సమావేశం కోరుట్ల డివిజన్లోని శ్రీ ప్రభాకర్ భవన్లో శనివారం రోజున జరిగింది ప్రస్తుత జనాభా ప్రతిపాదికన పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన జరిగినట్లయితే దక్షిణాది రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గి ఉత్తరాది రాష్ట్రాల అజమాసి పెరిగి నష్టపోతారన్నారు దేశంలో నక్స నిజాన్ని కమ్యూనిస్టులను రూపుమాపే ప్రయత్నాలు జరుగుతున్నాయని దేశంలో ఆర్ఎస్ఎస్ బిజెపి చేస్తున్న అరాచకాలను ప్రశ్నిస్తున్న అభ్యుదయ వాదులను కమ్యూనిస్టులను అన్చివేసే విధానాలు సరికావన్నారు రాష్ట్ర బడ్జెట్ విషయానికొస్తే 7 లక్షల కోట్ల అప్పు ఉన్నప్పటికీ ప్రభుత్వం 3 లక్షల కోట్లపై చిలుకు బడ్జెట్ను ప్రవేశపెట్టడంతో పాటు సంక్షేమ పథకాలకు కొంతమెరైన కేటాయింపులు జరగడం శుభ సూచకం అన్నారు అంకెల గారిడికి పరిమితం కాకుండా ఆయా పథకాలకు సంబంధించిన కేటాయింపులు సక్రమంగా అమలు జరిగితే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు పేద ప్రజలను కిందిస్థాయి ఉద్యోగులైన మున్సిపల్ గ్రామపంచాయతీ అంగన్వాడి మధ్యాహ్న భోజన పథకం లాంటి పేద ఉద్యోగులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పని చేయాలని విజ్ఞప్తి చేశారు శాసనసభలో ఎస్సీ వర్గీకరణ చట్టభద్రత కల్పించడాన్ని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల వర్తింపునకు సంబంధించిన బిల్లు ఆమోదం పొందడం పట్ల హర్ష వ్యక్తం చేశారు ఏప్రిల్ మే నెలలో గ్రామ మండల సిపిఐ మహాసభలు పూర్తి చేసుకొని జిల్లా మహాసభలు జూన్ 5న జగిత్యాల జిల్లా కేంద్రంలో తరుపున తీర్మానించారు ఈనెల 23న భగత్ సింగ్ వర్ధంతిని అన్నిచోట్ల ఘనంగా నిర్వహించాలని తీర్మానించారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా నేతలు వెన్న సురేష్ సిపిఐ రాష్ట్ర మాజీ కమిటీ సభ్యులు చిన్న విశ్వనాథం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు కార్యదర్శి ఎండి ముక్రం బీడీ కార్మిక సంఘం నేతలు కొక్కుల శాంత ఎన్నం రాధా మునుగోరు హనుమంతు మహమ్మద్ మౌలానా ఎండి ఉస్మాన్ అక్రమ్ పా ష ఎండి ఉస్మాన్ వెన్న మహేష్ ఇరు గుర్రాల భూమేశ్వర్ సాంబార్ మహేష్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు



## బాధిత కుటుంబానికి చేయూత



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (22) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామానికి చెందిన గోనే శంకర్ ఇల్లు గత కొన్ని రోజుల క్రితం అగ్ని ప్రమాదానికి గురై దగ్ధం కాగా మెట్ పల్లి పట్టణానికి చెందిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం బాధిత కుటుంబానికి ఆరుగురికి రెండు జతల బట్టలు, రైస్ బ్యాంక్ మరియు నిత్యవసరాలు, స్టీల్ వంట సామాగ్రి, దుప్పట్లు తదితర వస్తువులను బాధిత కుటుంబానికి సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు సురిగి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పుప్పాల నర్సయ్య, నేరేళ్ల సుభాష్ గౌడ్, కాంగ్రెస్ యువ నాయకుడు దేశెట్టి జీవన్, గౌడ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు ఎలుక అశోక్ గౌడ్, బిజెపి నాయకులు గంగుల మనోజ్ షాప్ల గణేష్, మనోజ్ అమ్ములు రాహుల్, అక్కూరి శివ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల మున్సిపల్ కమిషనర్‌గా స్పందన



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 22 :** జగిత్యాల మున్సిపల్ కమిషనర్ గా స్పందన శనివారం మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇంచార్జి కమిషనర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న చిరంజీవి స్థానంలో కమిషనర్ గా స్పందన నియమితులు కాగా శనివారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ స్పందన కు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కమిషనర్ స్పందన మాట్లాడుతూ పట్టణ పారిశుధ్యానికి పెద్దపీట వేస్తూ, పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందు ఉంచేందుకు కృషి చేస్తామన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం



**చురకలు విలేకరి, బీర్ పూర్, మార్చి 22 :** సారంగాపూర్ మండలంలోని పెంబట్ల కోనాపూర్ లో 102 స్తంభాలతో నిర్మాణం చేపట్టిన ఆలయ నిర్మాణానికి బీర్ పూర్ గ్రామానికి చెందిన కాసం వేణు గోపాల్ భాగ్యలక్ష్మి దంపతులు తమ వంతుగా రూ. 2,11,116లను శనివారం విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు విరాళం అందించిన వేణుగోపాల్ భాగ్యలక్ష్మి దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు రాజన్న శేఖర్, గుండ సురేష్, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బుక్కుల పంపిణీ




**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 22 :** మెట్‌పల్లి వంజరి సంఘం వారి ఆధ్వర్యంలో నాలుగవ వార్డు ఏకలవ్య నగర్ కాలనీ ఈద్గా ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు శనివారం వంజరి సంఘ జిల్లా అధ్యక్షులు బొమ్మెల శంకర్ నోట్ బుక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వంజర సంఘం మండల అధ్యక్షులు నవత్ రాజేందర్ ,సొంతి చిన్నయ్య, గంగోని సురేష్ ,శేఖర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికే విద్యుత్ కన్స్యూమర్ ఫోరం




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 22 :** జగిత్యాల పట్టణంలోని సబ్ డివిజన్ కార్యాలయం ఆవరణలో విద్యుత్ సమస్యల పరిష్కార వేదికను శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సిజిఆర్ఎఫ్ , చైర్పర్సన్ టిజిఎన్పీడీసీఎల్ ఎరుకల నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోదారుల సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. రైతులు ప్రతి ఒక్కరు కూడా మోటార్లకు కెపాసిటర్ను అమర్చుకోవాలని దాని వల్ల ఎన్నో లాభాలు ఉంటాయని, రైతులకు ఏదైనా విద్యుత్ సమస్యలు గాని ఉంటే వెంటనే విద్యుత్ కన్స్యూమర్ ఫోరంకు తెలియజేస్తే సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి సేవాలోపం ఉన్న ఫోరానికి ఫిర్యాదు చేయవచ్చునని. మీ ఫిర్యాదును వ్రాత పూర్వకముగా సర్వీసు కనెక్షన్ నెంబర్ మరియు మీ యొక్క పూర్తి చిరునామాతో పోస్టు ద్వారా గాని, మెయిల్ ద్వారా గాని, వ్యక్తిగతంగా గాని, వాట్సాప్ కు గాని, పై ఆఫీసుకు పంపాలని, ఫిర్యాదు చేయడానికై ఎలాంటి రుసుములు చెల్లించనక్కర లేదని, ఫిర్యాదు చేయుటకు వకీలు (అడ్వకేటు)ను కూడా పెట్టవలసిన అవసరలేదన్నారు. ఫిర్యాదుదారుల నుంచి మరింత వివరములు తెలుసుకొనుటకు అవసరమైన యెడల ఫోరం సభ్యులు మీ వద్దకే వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఫోరం సభ్యులు సలంద్ర రామకృష్ణ, లకావత్ కిషన్, మర్రిపల్లి రాజ గౌడ్, జగిత్యాల ఎస్ఈ సాలియా నాయక్, ఎడీఈ. జవహర్ లాల్ నాయక్, ఏఈలు, విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రకృతి వడగండ్లు, రైతుకు కడగండ్లు

## -గాలి వానకు నేలకొరిగిన పంటలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 22 :** బంగాళాఖాతం లో ఉపరితల ద్రోణి కారణంగా ఉత్తర, ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో శుక్రవారం ప్రకృతి కన్నెర్ర జేసి వడగళ్ళ వర్షం కురియడంతో పొట్టకొచ్చే సమయంలో పొలాలు,చేల్లలోని వివిధ పంటలు దెబ్బతిని నేలకొ రిగాయి.జగిత్యాల జిల్లా లోని వెల్గటూర్ ఉమ్మడి మండలం శాలపల్లె, చెగ్యాం, స్థంబంపల్లి, కొత్తపల్లి, గోదావరి పరివాహక ప్రాంత వివిధ గ్రామాల్లో అరుగాలం కష్టించి,అప్పులుతెచ్చి పంట సాగు చేసుకున్న రైతుల పట్ల ప్రకృతి కన్నెర్రజేసింది.అకాల వర్షంతో కొన్నిరోజులైతే చేతికం దే మొక్కజొన్న ,వరి,మిరప,దోస టమాట,నువ్వు, మామిడి పంట లు, వడగళ్ల వాన ఈదురుగాలు లకు నేలకొరిగి తీవ్రనష్టం కలిగింది.పంటలు పండుతా యన్న ఆశ తోఅప్పులు తెచ్చి పంటలుసాగు చేసి రసాయన ఎరువులు చల్లి, సాగునీటి కోసం ఎన్నో ఇబ్బందు లు పడినప్పటికీ అకాల వర్షం మా ఆశలను అడి యాశలు చేసిందని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీని తో మా భవిష్యత్ అంధకారంలో పడిం దని ప్రభుత్వం తమపట్ల కనిక రించి పంటలనష్టంఅంచన వేసి నష్టపరిహారం అందించి ఆదుకో వాలని రైతులుకోరుతున్నారు.

# అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## -మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 22 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ డిమాండ్ చేశారు. శనివారం జగిత్యాల రూరల్ మండలంలోని హైదర్పల్లి, సారంగాపూర్ మండలంలోని లక్ష్మిదేవిపల్లి గ్రామంలో ఆకాల వర్షాలకు నష్టపోయిన మామిడి పంట, మొక్కజోన్న పంటలను రైతులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా దావ వసంత మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఫసల్ భీమా యోజన పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం హైదర్పల్లి గ్రామానికి చెందిన వెంకటి అనే రైతు గేదె పిడుగుపాటుతో మృతి చెందగా రైతును పరామర్శించి, నష్ట పరిహారం అందిం చాలని సంబంధింత అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కొల్ముల రమణ, పిఎసిఎస్ చైర్మన్ మహిపాల్రెడ్డి, మాజీ సర్పంచ్ అంజన్న, నాయకులు గంగారెడ్డి, సాగి సత్యంరావు, గంగాధర్, నర్సయ్య, మహిపాల్, శంకర్, గంగాధర్, నర్సయ్య, స్వామిరెడ్డి, నరేష్, శేఖర్, భీమయ్య, భూమయ్య, దుబ్బరాజం, రాజన్న, ప్రశాంత్, ప్రసాద్, జలంధర్, గంగాధర్, గంగారెడ్డి, రవి, మహేస్, మల్లేష్, ఇంద్రయ్య, రాజశేఖర్, గంగయ్య, రైతులు పాల్గొన్నారు.

# ఒక్క సిసి కెమెరా 100 పోలీసులతో సమానం

## -ధర్మపురి సీఐ రాంనరసింహ రెడ్డి



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 22 :** ఒక్క సిసి కెమెరా 100 పోలీసులతో సమానమని ధర్మపురి సీఐ రాంనరసింహ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలోని ప్రార్ధన మందిరాల్లో సీసీ కెమెరాలు తప్పని సరిగా ఉండాలని సూచించడంతో జగిత్యాల డిఎస్పి రఘు చందర్ సూచనల మేరకు శనివారం నేరెళ్ల గ్రామంలోని సాంబశివుడి ఆలయంలో 5 సీసీ కెమెరాలను ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ .రాం నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భద్రతపరంగా గ్రామాన్ని సురక్షితంగా ఉంచడానికి, దేవాల యాలలో కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, నేరాలను అరికట్టే చర్యల్లో భాగంగా అందరూ తమ పరిసర ప్రాంతాల్లో మరియు దేవాలయాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని పోలీసులకు సహకరించాలన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటులో సహకరించిన ఆలయ కమిటీ చైర్మన్ జాజాల రవీందర్, కమిటీ సభ్యులకు సిఐ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

# అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**చురకలు విలేకరి, గొల్లపల్లి, మార్చి 22 :** ఆకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మాజీ ఎంపీటీసీ సభ్యులు గోవిందుల లావణ్య-జలపతి ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ గొల్లపల్లి మండలంలో శుక్రవారం కురిసిన అకాల వర్షానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు నష్టపోయారని, ముఖ్యంగా మొక్క జొన్న, నువ్వు, వరి, మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఈ సంవత్సరం రైతుకు దిగుబడి లేక పెట్టుబడి రాక రైతులు ఇబ్బంది పడుతున్నారని, దానికి తోడు ఈ అకాల వర్షం రైతును తీవ్ర నష్టానికి గురి చేసిందన్నారు. అనంతరం మండల వ్యవసాయ అధికారులు పంట నష్టం అంచనా వేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలని గొల్లపల్లి మండల వ్యవసాయ అధికారిని కరుణకు వినతిపత్రం అందజేశారు.

# జ్ఞానోదయలో ప్రపంచ నీటి దినోత్సవం




**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 22 :** మెట్ పల్లి పట్టణ కేంద్రంలోని జ్ఞానోదయ డిగ్రీ, పీజీ కళాశాలలో శనివారం నెహ్రూ యువ కేంద్రం జగిత్యాల ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్, ( సైకాలజిస్ట్ ), భూమేష్, కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ లు నీటి వాడకంపై నీటిని వృధా చేయకుండా ఎలా కాపాడాలో మరియు నీటి యొక్క విలువ మన ప్రపంచానికి ఎంత ఉందని తెలియజేశారు.నీరు లేనిది మన ప్రపంచమే శూన్యమన్నారు. విద్యార్థిని విద్యార్థులకు నీటిని వృధా చేయకుండా వాడుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, ఉపన్యాస పోటీలు నిర్వహించగా, విజేతలుగా నిలిచిన బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సంతోష్, యువజన వాలంటరీ మారం గణేష్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వంజర జిల్లా అధ్యక్షులు తరపున టెంపుల్‌కు డొనేషన్



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, మార్చి 22 :** మెడిపల్లి టెంపుల్ పట్టణ ముందుకు వాళ్ళు గ్రామ కమిటీ నుంచి మెట్ పల్లి జిల్లా వంజర సంఘం అధ్యక్షులు దగ్గర రావడం జరిగింది వారికి మనము మాది కూడా ప్రాబ్లం మెడిపల్లి కాబట్టి 11100 11 రూపాయలు వంజర సంఘం అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు బొమ్మల శంకర్ డొనేషన్ ఆయన మాట్లాడుతూ ఏ సహాయమైనా నా దగ్గరికి రాగలరని చేయడం జరిగింది. దీనిలో మాజీ ఎంపీటీసీ గుండెల నగేష్ గుండెల బాపయ్య గుండెల రాజు పంచాయతీ నాగేష్ రాజన్న లింగం పంచాయతీ స్వామి రాజన్న లింగం ఉన్నారు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాలీ బోల్తా పడి 20 మందికి గాయాలు

**-మెరుగైన వైద్యం అందించాలి... మంత్రి శ్రీధర్ బాబు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని) మార్చి 22 :** పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని బట్టుపల్లి గ్రామం నుండి 20 మంది ట్రాలీలో రైతు కూలీ పనికి వెళ్తుండగా నాగేపల్లి స్టేజ్ వద్ద ఆటో బోల్తా బోల్తా కొట్టింది. అందులో ప్రయాణిస్తున్న వారికి చాలా వరకు తీవ్ర గాయాలయ్యాయి.క్షత గాత్రులను వెంటవెంటనే అంబులెన్స్లో తరలించారు. బట్టుపల్లి గ్రామస్తుల ట్రాలీ బోల్తా విషయం మంత్రి శ్రీధర్ బాబు కి తెలియజేయగానే రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు మంథని ప్రభుత్వాసుపత్రి సూపర్డెంట్ మరియు డాక్టర్ రామకృష్ణ తో మాట్లాడి ఆస్పత్రిలో చేర్పించడం జరిగింది. తీవ్ర గాయాలైన వారికి వెంటనే మెరుగైన వైద్యం అందించాలని కోరారు,కొందరికి కాళ్లు చేతులు విరగగా మెరుగైన వైద్యం కోసం కొంత మందిని గోదావరిఖని మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ హిమబిందు తో మంత్రి మాట్లాడి పంపించడం జరిగింది,మంత్రి ఆదేశాల మేరకు ఏసిపి రమేష్ గ గోదావరిఖని ఆస్పత్రిలో పర్యవేక్షిస్తూ ఎమర్జెన్సీ ఉన్నవాళ్లను మెరుగైన వైద్య సేవల కోసం ఎంజీఎం, నిమ్స్ వైద్య సేవల కోసం పేషెంట్లను పంపించడం జరిగింది,కండెల ఎర్రక్క కరీంనగర్ లోని అపోలో హాస్పిటల్ కి పంపించగా ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరడం జరిగింది. అలాగే మంత్రి శ్రీధర్ బాబు వారి పరిస్థితిని ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటున్నారు. సహాయక చర్యల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ రెల్లి కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాల క్షేత్రస్థాయి పరిశీలన

**-పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు, 163 బిఎన్ ఎస్ఎస్ -2023 అమలు**
**-జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 22 :** సిరిసిల్ల పట్టణంలోని కుసుమరాయ్య,జడ్ పిహెచ్ ఎస్ గీతనగర్ తో పాటు పలు పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించి,పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు విధులలో ఉన్న పోలీస్ అధికారులకు,సిబ్బందికి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సలహాలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ.. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ..పదవ తరగతి పరీక్షల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 35 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు 163 బిఎన్ ఎస్-ఎస్-2023 అమలులో ఉంటుందన్నారు. పరీక్షలు జరిగే సమయంలో సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు పేపరు వచ్చేటప్పుడు తీసుకొని వెళ్లేటప్పుడు తప్పకుండా ఎస్కార్ట్ ఉండాలని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో అధికారులు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఎస్పీ వెంట సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ ,సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలు



**చురకలు విలేఖరి వీణవంక మార్చి 22 :** వీణవంక మండల కేంద్రంలో శాలివాహన జయంతి వేడుకలను మండల కుమ్మరి సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడారు.మొట్టమొదటి తెలుగు చక్రవర్తిగా గౌతమి పుత్ర శాతకర్ణి గా ప్రసిద్ధిచెందాడనీ పేర్కొన్నారు నవశక సృష్టికర్త ప్రథమ ఆంధ్ర మహాపాలకుడి గా శేషుని అనుగ్రహంతో కుమ్మరి ఇంట్లో జన్మించడం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం 1076 జీవో ను అమలు చేసి శాలి వాహన చక్రవర్తి జయంతి, వర్ధంతుల ను అధికారికంగా జర్పించాలని కోరారు.కుమ్మర్లను ఆర్థికంగా, రాజకీయంగా, విద్య వైద్యం రంగాలలో అభివృద్ధి కొరకై ప్రభుత్వం చేయూత అందించాలని కోరారు.చట్టసభల్లో సముచిత ప్రాతినిత్యం కల్పించాలన్నారు. కుమ్మర్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనీ లేని యెడల కుమ్మర్లంతా రాజ్యాంగబద్ధంగా రాష్ట్రమంతా న్యాయపోరాటం చేస్తామని ప్రభుత్వానికి శాలివాహన జయంతి సందర్భంగా తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘ మండల అధ్యక్షులు ఆవునూరి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు చిలివేరి రమేష్, మందారపు నరేష్, నల్లవెల్లి నవీన్, నల్లవెల్లి సమ్మయ్య, తాటికొండ తిరుపతి , సిలివేరు రాజు, కొలిశెట్టి మొండయ్య, కొలిశెట్టి లింగస్వామి, కొలిశెట్టి అశోక్, తాటికొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాల ఉత్తర్వుల అందజేత



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 22 :** సింగరేణి సంస్థ రామగుండం-3 ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మృతి చెందిన ఉద్యోగులకు సంబంధించిన 15 మందికి కారుణ్య నియామక ఉద్యోగాల ఉత్తర్వులను శనివారం జి.ఎం. కార్యాలయంనందు నిర్వహించిన కార్యక్రమంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివినప్పటికీ సింగరేణి సంస్థలో ఉద్యోగానికి ఉన్న ప్రాధాన్య తను గుర్తించి సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్ ఉద్యోగంలో చేరుతున్నారని, అయితే ఆ స్థాయికి తగ్గట్టుగా పని చేస్తూ, అధికారులు, సూపర్ వైజర్ల ఆదేశాలను పాటిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, భద్రతతో విధులు నిర్వహించాలని కోరారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని, చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని, సీనియర్ ఉద్యోగుల దగ్గర పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేస్తూ భవిష్యత్తులో పదోన్నతులు పొందుతూ, కుటుంబంతో పాటు సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డి.పి.ఎం. గుర్రం శ్రీహరి, సీనియర్ అసిస్టెంట్ శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## 15 నెలలు కావస్తున్న విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు




**చురకలు విలేఖరి వీణవంక మార్చి 22 :** ప్రజా ప్రభుత్వమని చెప్పుకునే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యలను ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా అని బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు రాపర్తి అఖిల్ గౌడ్ ఉన్నారు. బీ ఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అసెంబ్లీ ముట్టడి పిలుపు మేరకు బీ ఆర్ఎస్వి నాయకులను రాపర్తి అఖిల్ గౌడ్ ను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యారంగం మొత్తం నిర్వీర్యం అయ్యే పరిస్థితిలో ఉందన్నారు దీనికి నిదర్శనం బడ్జెట్లో విద్యా రంగానికి కేటాయింపులు చూస్తే అర్థమవుతుందని ఈ రాష్ట్రంలో ఇప్పటివరకు 15 నెలల కాలంలో నేటి బాలలే రేపటి పౌరులని చెప్పుకునే విద్యావ్యవస్థలో ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగంలో అనేక మార్పులు వచ్చిన విద్యార్థుల సంఖ్య అనుగుణంగా ఉపాధ్యాయులు లేకపోవడం ఫర్నిచర్ సౌకర్యం లేకపోవడం సమస్యలకు నిలయంగా ప్రభుత్వ పాఠశాలలో ఉండడం వలన విద్యార్థుల సంఖ్య ప్రభుత్వ పాఠశాలలో తగ్గిందన్నారు.అక్రమ అరెస్టులను ఆపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ లీగల్ సెల్ విస్తృతస్థాయి సమావేశం



**చురకలు ప్రతినిధి,కరీంనగర్, మార్చి 22 :** స్థానిక వావిలాల పల్లిలోని ఓ ప్రైవేట్ ఇంట్లో శనివారం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ కల్లెపల్లి లక్ష్మయ్యఆధ్వర్యంలో లీగల్ సెల్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు .లక్ష్మయ్య మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా కోర్టులో కాళీ ఐతున్న, కాబోతున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్లు విషయంలో అర్హత కలిగిన కాంగ్రెస్ లీగల్ సెల్ కార్యకర్తల ను పరిగణ లోకి తీసుకునీ , సంబధిత మంత్రులతో మాట్లాడి వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ న్యాయవాదులు లుక్క రాజేశం, నరసింహారెడ్డి, శంకరయ్య, రాచకొండ ప్రభాకర్, ప్రతాప్, బాలకిషన్ రావు మాట్లాడుతూ జిల్లా లో కాంగ్రెస్ లీగల్ సెల్ ను బలోపేతం చేయడానికి ప్రతీ ఒక్కరూ కృషి చెయ్యాలని, అదే విధంగా ఏప్రిల్ లో జరగబోయే కరీంనగర్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో లీగల్ సెల్ నుండి నిలబడే వ్యక్తులను గెలిపించే బాధ్యతను తీసుకోవాలని ఐదుగురితో కమిటీ వేశారు. కమిటీలో లుక్క రాజేశం, పెంచాల లక్ష్మణ్ రావు, ఆర్ దేవేందర్ రెడ్డి, నరసింహారెడ్డి, రాచకొండ ప్రభాకర్ సభ్యులు గా కొనసాగుతారని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బాధ్యులు, కార్యవర్గ సభ్యులు, సీనియర్ , జూనియర్ న్యాయ వాదులు పాల్గొన్నారు.

## హిందీ పరీక్షకు 99.87% మంది విద్యార్థులు హాజరు

**-జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి)మార్చి 22 :** పెద్దపల్లి జిల్లాలో నేడు జరిగిన 10వ తరగతీ హిందీ పరీక్షకు 99.87% మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.హిందీ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఎక్కడ ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని అన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ 1 పరీక్షా సెంటర్ ను, 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 16 సెంటర్లను, అసిస్టెంట్ కమిషనర్ పరీక్షల విభాగం 3 సెంటర్లను, జిల్లా విద్యాశాఖ అధికారి 5 పరీక్షా కేంద్రాలను సందర్శించారని తెలిపారు. హిందీ పరీక్షకు 7383 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 7374 మంది విద్యార్థులు హాజరయ్యారని, మొత్తం 99.87% హాజరు శాతం ఉందని, పరీక్షలు సజావుగా జరిగాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పార్టీకి సేవలందించిన వారికే పదవులు



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మార్చి 22 :** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ లో దశాబ్ద కాలం పాటు నుండి కష్టపడుతున్న కార్యకర్తలు ఎందరో ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా గౌరవ మానకొండూర్ శాసన సభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ గారు విశిష్ట సేవలు అందిస్తున్నారని, రాష్ట్ర స్థాయిలో అన్ని జిల్లాల అధ్యక్ష స్థానం మార్పు సాధారణ విషయమని అన్నారు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్. గన్నేరువారం మండలంలో పత్రికా సమావేశంలో మాట్లాడుతూ మీడియాలో జిల్లా అధ్యక్ష స్థానం పై వస్తున్న వార్తలపై మాట్లాడారు. ఎలాంటి అపోహాలు లేకుండా గ్రామ మండల స్థాయి కార్యకర్తలకు తగిన గుర్తింపు తొందరలో లభిస్తుందని, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ గారు పదేళ్ల విశిష్ట సేవలు అందించిన వారిని క్యాటగిరి ఏ లో, అసెంబ్లీ ఎన్నికలముందు పార్టీ లో చేరి అధికారం లోకి రావడానికి తోడ్పాటు నిచ్చిన వారిని క్యాటగిరి బి లో, అధికారం వచ్చిన తరువాత పార్టీలో చేరిన వారిని కేటగిరి సి లో చేర్చడం జరుగుతుందని పార్టీ పదవులు నామినేటెడ్ పదవులు వాటికి అనుగుణంగా ఇవ్వడం జరుగుతుందని కాబట్టి కార్యకర్తలు అధైర్యపడొద్దని అన్నారు. వలసలు పార్టీలో ఉంటాయని కానీ జిల్లా అధ్యక్ష పదవి పై వలస వాదులు ఆశలు పెట్టుకోవద్దని సూచించారు. గౌరవ మంత్రులు పొన్నం ప్రభాకర్ గారు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, శాసన సభ్యులు పరిస్థితులని చక్కబెట్టే పనిలో ఉన్నారని, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి నేతృత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని అలాగే పార్టీ లో జోడు పదవులు ఉండొద్దనే తీర్మానానికి అనుగుణంగానే నియామకాలు జరుగుతాయని సుజిత్ కుమార్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మెర రవీందర్ రెడ్డి, గన్నేరువరం మండల అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి దేశరాజు అనిల్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాడ సతీష్ రెడ్డి,నాయకులు ఏలేటి సతీష్ రెడ్డి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహాల ముసుగులు వెంటనే తొలగించాలి



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మార్చి 22 :** ఎల్ఎండి వద్ద అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ముసుగు తొలగించి ఆవిష్కరించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్ డిమాండ్ చేశారు. విగ్రహాల ఆవిష్కరణ కోసం 13 రోజులుగా జెఎసి చేపడు తున్న దీక్షలను ఆయన సందర్శించి, మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిమ్మాపూర్ మండలంలోని ఎల్ఎండి వద్ద అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను అంబేద్కర్, దళిత సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పారని, విగ్రహాలను ఆవిష్కరించకుండా ఆర్టీసీ ఎండి సజ్జనార్ ఆర్టీసీ స్థలంలో నెలకొల్పారంటూ అడ్డుపడటం సరైంది కాదని, ఆ విగ్రహాల ఆవిష్కరణ కోసం గతంలో అప్పటి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు వినతి పత్రాన్ని అందజేశామని, ప్రస్తుత ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి కూడా తీసుకు వచ్చామని, మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి కూడా తీసుకు వెళ్లామని, విగ్రహాల ఆవిష్కరణ చేయకుండా కాలయాపన చేస్తున్నారని, తిమ్మాపూర్ మండలంలోని విగ్రహాల ఆవిష్కరణ కోసం అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు దళిత నాయకులు జెఎసిగా ఏర్పడి విగ్రహాల ఆవిష్కరణ కోసం నిరసన దీక్షలు కూడా చేపట్టేంత వరకు తీసుకు వచ్చారని, ఇకనైనా అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ఉన్న ముసుగు తొలగించి, ఆవిష్కరించాలని, లేని పక్షంలో అన్ని రాజకీయ, కుల సంఘాల కలుపుకొని ప్రజల మద్దతుతో అమరణ దీక్ష చేపట్టి తెలంగాణ రాష్ట్రమంతా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆర్టీసీ ఎండి సజ్జనార్‌ను హెచ్చరించారు. మానకొండూర్ శాసన సభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ తను శాసన సభ్యునిగా ఎన్నికైన వెంటనే ఎంతో వివాదంతో కూడుకొని అల్గునూర్‌లో పక్కన పెట్టిన అంబేద్కర్ విగ్రహాన్ని నడి సెంటర్ ఏర్పాటు చేయించిన ఘనత వారికి ఉందని, ఆర్టీసీ ఎండి సజ్జనార్ విషయంలో వారు కఠినంగా నిర్ణయం తీసుకొని, వారి నియోజక వర్గంలో వారు తలుచుకుంటూ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు వేసి ఉన్న ముసుగులను తొలగించి, ఆవిష్కరించగలుగుతారని వారు తెలిపారు. ఆర్టీసీ ఎండి సజ్జనార్ అగ్రవర్ణాల అహంకారం తో భారత దేశానికి రాజ్యాంగాన్ని అందించి దశ, దిశ చూపిన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి ముగుసు వేయించడం బాధాకరమని, ఇకనైనా వారు మేల్కొనాలని, వారు మేల్కొనేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని , నేషనల్ ఎస్సీ కమిషన్, స్టేట్ ఎస్సీ కమిషన్‌తోపాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్‌ల దృష్టికి తీసుకెళ్తామని, వారు తప్పకుండా విగ్రహాల ఆవిష్కరణకు కృషి చేస్తామని హామీ ఇచ్చారని, వారు ఇచ్చిన హామీ ప్రకారం ఏప్రిల్ 14 వరకు ముసుగులు తొలగించి, విగ్రహాలను ఆవిష్కరిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ జెఎసి నాయకులు వంతడపుల సంపత్, వడ్లూరి శంకర్, రజక సంఘం రాష్ట్ర కన్వీనర్ రామడుగు సంపత్, ఎంఆర్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కనకం అంజి, మాజీ ఎంపిపి కనకం కొమురయ్య, అంబాల సతీష్, మల్లేశం, పొన్నం అనిల్, పాశం అశోక్ రెడ్డి, మురళీ, రాజయ్య, మాతంగి శంకర్, సముద్రాల మల్లేశం, మేకల సునీల్, కండె లక్ష్మయ్య తదితరులున్నారు.

# పరీక్షల కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ పమేలా సత్పతి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 22 :** పదవ తరగతి పరీక్షల కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కరీంనగర్ ముఖరంపురలోని ప్రభుత్వ పురాతన పాఠశాల, వాణినికేతన్ పాఠశాల, మంకమ్మతోట లోని ధన్గర్ వాడి ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కల్పించిన మౌళిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాల న్నారు.ఎలాంటి మాల్ ప్రాక్టీసుకు అవకాశం ఇవ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు.సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసు కున్నారు.పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, వాచీలు, కాలిక్యులేటర్లు అనుమతించొద్దని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులతో పాటు, సిబ్బందిని నిశిత పరిశీలన అనంతరమే అనుమతించాలని తెలిపారు.పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా పోలీస్ ఎస్కార్ట్ తో చేయాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు.

## దుమాలకు టిజి ఆర్‌టిసి బస్సును నడపాలి

**-ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి పత్రం**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 22 :** ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామానికి ఆర్టీసీ బస్సును మూడుట్రిప్పులు నడపాలని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో కలెక్టర్ కు దుమాల గ్రామానికి చెందిన మల్యాల రమేష్ వినతి పత్రాన్ని అందజేశారు.ఆ పత్రంపై కలెక్టర్ సంతకం చేసి డిపో మేనేజర్ కు ఆదేశాలు జారీ చేసిన ఇప్పటివరకు బస్సు ను నడపడం లేదని రమేష్ వాపోయారు. వెంటనే బస్సును దుమాల కు ప్రతి రోజు మూడు ట్రిప్పులు నడపాలని ఆయన కోరారు.

## రైతుల్ని ఆదుకొని నష్టపరిహారం ఇవ్వాలి

**-బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 22 :** రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలో శుక్రవారం కురిసిన అకాల రాళ్ల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ఆదుకొని నష్టపరిహారం అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులు ఆరుగాలం తన శ్రమతో కష్టం చేసి, ఎంతో పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే సమయానికి రాళ్లతో కూడిన అకాల వర్షాలు కురవడం మూలంగా పంట నష్టపోయింది అని అన్నారు. నష్టపోయిన గ్రామాల రైతుల్ని ఆదుకోవాలని కోరారు. కేవలం వ్యవసాయం ఆధారంగా బతికే రైతుల యొక్క పంట చేతికి అందే సమయానికి ఇలా పంట నష్టం జరగడం వల్ల వారిని ఆదుకునే వారు ఎవరూ లేరని కావున వారికి వ్యవసాయ అధికారులతో నష్టం శాతాన్ని అంచనా వేయించి తక్షణమే నష్టపరిహారం అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## మాదిగ హక్కుల దండోరా కోర్ కమిటీ సమావేశం




**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మార్చి 22 :** మాదిగ హక్కుల దండోరా కోరుకుంటూ సమావేశం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలో ఎల్కపల్లి రాజెందర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు సునిల్ మాదిగ,గౌరవ అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ హాజరయ్యారు.ఈ సందర్భంగా కోర్ కమిటీలో పలు అంశాలపై చర్చించారు. ఎస్సీ వర్గీకరణ ఘనత సిఎం రేవంత్ కే దక్కుతుం దన్నారు. ఇక నుండి అన్ని రంగాల్లో వాటా తెచ్చుకుంటామన్నారు. బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ, ఎంఐఎం పార్టీల ప్రజా ప్రతినిధులు మద్దతు తెలిపినందుకు గాను కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగహక్కుల దండోరా కోరు కమిటీ గౌరవధ్యక్షురాలు అందెల భవాని రెడ్డి,మహిళా అధ్యక్షురాలు రోజారాణి, ఉపాధ్యక్షులు వడ్లూరి శ్రీనివాస్, అధికార ప్రతినిధి ప్రవీణ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మాట్ల రమేష్,నృతారి రవీందర్, చిలుక రాజేశం,పోచయ్య ఉన్నారు.

## అకాల వర్షం ...రైతుల్లో ఆందోళన..



**చురకలు విలేకరి, రాయికల్, మార్చి 22 :** ఆకాల వర్షంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. రాయికల్ మండలంలో శుక్రవారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది. ఈదురుగాలులతో కురిసిన వానకు మొక్కజొన్న పంట నేలవాలింది. గత నాలుగు సంవత్సరాలుగా మామిడి పంట దిగుబడి లేక ఆర్థికంగా నష్టపోయిన మామిడి రైతులు ఈ సీజన్లో కాస్త మామిడి పంట రాగా ఆ కాస్త పంట సైతం అకాల వర్షంతో మామిడి నేలరాలింది. నేల రాలిన మామిడిని చూసి రైతులు ఆవేదన చెందారు.

# బుగ్గారం మండలంలో 300 ఎకరాల్లో పంట నష్టం

## -ప్రాథమికంగా అంచనాకు వచ్చిన అధికారులు



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 22 :** ఈదురు గాలులు, అకాల వర్షాలతో జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలో 200 ఎకరాల్లో మొక్క జొన్న పంటకు నష్టం వాటిల్లినట్టు ప్రాథమికంగా నిర్ధారించామని వ్యవసాయ విస్తరణ అధికారి నవీద్ తెలిపారు. శనివారం ఆయన వెల్గొండ గ్రామంలో దెబ్బతిన్న పంటను పరిశీలించారు. ధాన్యం పూర్తిగా పరిపక్వతకు రాని పంట నేలకు ఒరిగినట్టు గుర్తించామని ఆయన చెప్పారు.బుగ్గారం, వెల్గొండ గ్రామాల్లో ఎక్కువ మొత్తం నష్టం జరిగిందన్నారు. బుగ్గారం,వెల్గొండలో పంట దెబ్బతిన్న రైతులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేముల సుభాష్ పరామర్శించి, వ్యవసాయ క్షేత్రాల్లోకి వెళ్లి, దెబ్బతిన్న పంటలను ఆయన పరిశీలించారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారం తో ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన భరోసానిచ్చారు. ఈ కార్యక్రమాల్లో మండల ఉపాధ్యక్షులు నగునూరి నర్సగౌడ్, మండల యూత్ అధ్యక్షులు సిగిరి అంజిత్, తాడేపు లింగన్న,దసర్తి పోసన్న,నక్క శంకర్, దూడ తిరుపతి, కేతిరెడ్డి, వెల్గొండ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కస్తూరి మల్లేష్, రైతులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా మానేర్ విద్యాసంస్థల 39వ వార్సికోత్సవం

## -వేడుకలను ప్రారంబించిన ఎస్.యూ వైస్‌చాన్స్‌లర్ ఉమేష్ కుమార్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 22 :** కరీంనగర్ లోని మానేరు విద్యాసంస్థల 39వ వార్సికోత్సవ వేడుకలు శనివారం రాత్రి పద్మనగర్‌లోని మానేరు సీబీఎస్ఈ పాఠశాల ఆవరణలో అట్టహాసంగా జరిగాయి. తేజస్ 2025 పేరిట నిర్వహించిన ఈ వేడుకలను శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ యు ఉమేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్‌లో గత 39 సంవత్సరాలుగా విద్యారంగంలో మానేరు విద్యాసంస్థలు దిగ్విజయంగా నడుస్తుండడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థి లక్ష్య సిద్ధితో సాధన చేస్తే ఉన్నత ఫలితాలను సాధిస్తారని, లక్ష్యాన్ని ఎంచుకొని అది సాధించే వరకు కష్టపడాలని సూచించారు. మానేరు విద్యాసంస్థల అధినేత కదారి అనంతరెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ లో 1986 సంవత్సరంలో 80 మంది విద్యార్థులతో ప్రారంబమైన విద్యాసంస్థలు నేడు ఎన్నో వేల మంది విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యనందించే విధంగా రూపుదిద్దుకున్నట్లు తెలిపారు. విద్యాసంస్థలలో చదివిన చాలా మంది విద్యార్థులు నేడు డాక్టర్‌లుగా, సివిల్ సర్వీసెస్ ఉద్యోగులుగా, లాయర్‌లుగా, సాఫ్ట్‌వేర్‌లుగా, జడ్జిలుగా, ఇంజనీర్‌లుగా ఇలా ప్రపంచ వ్యాప్తంగా ఉన్నతంగా ఎదిగారన్నారు. మానేరు విద్యాసంస్థల విద్యార్థులు ప్రతి సంవత్సరం వివిధ స్థాయిలో పోటీ పరీక్షలే కాకుండా ఒలంపియాడ్‌లు, టాలెంట్‌టెస్ట్‌లలో జాతీయ స్థాయిలో ర్యాంక్‌లను కైవసం చేసుకొన్నట్లు తెలిపారు. సెమ్స్ ఒలంపియాడ్‌లో మానేరు సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థి ఆత్రేయ ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. అదే విధంగా ఇటీవల పుదుచ్చేరిలో జరిగిన సౌత్ ఇండియా సైన్స్ ఫెస్టివల్‌లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మానేరు పాఠశాల విద్యార్థిని అర్ఫా యుస్రా పాల్గొని పలువురి మన్నలను పొందినట్లు తెలిపారు. అదే విధంగా ఇటీవల తెలంగాణలో పెద్ద ఎత్తున నిర్వహించిన సీఎం కప్ 2024 పోటిల్లో మానేరు విద్యాసంస్థల నుంచి వివిధ క్రీడల్లో సుమారు 38 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటిల్లో పాల్గొన్నట్లు తెలిపారు. మానేరు విద్యాసంస్థల మేనేజర్ డైరెక్టర్ కదారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మానేరు విద్యార్థులకు అమెరికాలో జరిగే విద్యాబోదనను అందించేందుకు త్వరలో అమెరికాలోని ప్రముఖ విద్యాసంస్థతో ఒప్పందం చేసుకోబోతున్నట్లు తెలిపారు. మానేరు విద్యార్థులు నేడు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నారని, ఉన్నత స్థాయిలో చాలా మంది ఉన్నారని ఊదాహరణకు తనే అమెరికాలోని ఒక కంపెనీకి వైస్ ప్రసిడెంట్‌గా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత కాలంలో విద్యార్థులు కేవలం విద్యలోనే కాకుండా అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మానేర్ క్యాట్ లాంటి పోటీ పరీక్షను ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం మానేర్ క్యాట్ 2025 పరీక్షలో టాప్ టెన్‌లో నిలిచిన విద్యార్థులు సుమారు లక్ష రూపాయల మేరకు నగదు పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ వేడుకల్లో మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కదారి సునీతా రెడ్డి, 20 మాజీ కార్పొరేటర్లు జయశ్రీ , రమేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీరాములు, మాజీ ఎంపీటీసీ శివకుమార్ , అనంత ఆచార్య, తో పాటు ప్రిన్సిపల్‌లు, వైస్ ప్రిన్సిపల్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక, నాటిక ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో అలరించాయి.

# విద్యార్థులకు “కళ్ళజోడు పంపిణి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 22 :** స్థానిక 8వ కాలనీ లోని సింగరేణి ఉన్నత పాఠశాల,సెక్టార్ -3, నందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త కార్యక్రమాలైన నేషనల్ ప్రోగ్రాం ఫర్ కంట్రోల్ బ్లైండ్ నెస్/రాష్ట్రీయ బాలల స్వస్థత కార్యక్రమంలో భాగంగా 5 నుండి 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు కంటి వైద్య నిపుణులచే పరీక్షలు నిర్వహించారు.అలాగే విద్యార్థులకు దృష్టి లోపం నకు గల కారణాలు, చిన్న వయస్సులో గుర్తించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార నియమాలు వివరించారు అలాగే దృష్టిలోపం ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి “కంటి అద్దాల పంపిణి “ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కళ్యాణ మహోత్సవానికి మంత్రి శ్రీధర్ బాబుకు ఆహ్వానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 22 :** భద్రాచలంలో ఏప్రిల్ 6 జరిగే సీతారాముల కల్యాణ మహోత్సవానికి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ను ఆహ్వానించారు. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య కమిషనర్ శ్రీధర్ ఎగ్జిక్యూటివ్ అధికారి రమ దేవిలతో వారు శనివారం నాడు అసెంబ్లీ ప్రాంగణంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబును కలిసి స్వామివార్ల కళ్యాణ పత్రికను అందజేశారు. అలాగే ఏప్రిల్ 6 తో పాటు ఏప్రిల్ 7న జరిగే శ్రీరామ పట్టాభిషేకం పండుగకు రెండు రోజులపాటు తప్పనిసరిగా పాల్గొనాలని వేద పండితులు కోరారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బండి సంజయ్



**చురకలు విలేఖరి వీణవంక మార్చి 22 :** వీణవంక మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ముదిగంటి విద్యాసాగర్ రెడ్డి వల్ల తండ్రి మరణ వార్త తెలియజేయడంతో వారి కుటుంబానికి పరామర్శించి మృతి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.వారి వెంట బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్, రామిడి ఆదిరెడ్డి,పెద్ది మల్లారెడ్డి ఎనగంటి శ్రీనివాస్ ముత్యాల రవీందర్ బొంగని సదానందం,భాస్కర్,శ్రీనివాస్ రెడ్డి,గొడుగు వినోద్,గోపి,హరీష్,అజయ్, శివ,తిరుపతి రెడ్డి,సతీష్,మారం తిరుపతిరెడ్డి, దాసారపు అశోక్,శ్రీనివాస్, కంకల సంతోష్,దామోదర్,ఉడుత కుమార్, అనిల్, బాబురావు,ప్రశాంత్, ముత్యాల సతీష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తోటి ఫోటోగ్రాఫర్‌కు 12 ఆర్థిక సహాయం అందజేత



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పాలకుర్తి) మార్చి 22 :** పాలకుర్తి మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేష్ వైద్య ఆధ్వర్యంలో 12 వేల రూపాయల చెక్కును తోటి ఫోటోగ్రాఫర్ గుండా మధు కు శనివారం అందజేశారు. గుండా మధు ఇటీవలే జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిపోగా అతనికి జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లెర్ల ఉదయ్, జిల్లా కార్యదర్శి ఎం డి ఇర్ఫాన్ తోపాటు పాలకుర్తి మండల ఫోటోగ్రాఫర్స్ పరామర్శించి రాష్ట్ర సంఘం పంపించిన12 వేల రూపాయలు చెక్కును అందించారు. చేయూత చెక్కును రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ కు జిల్లా అధ్యక్షుడు విజయ్తో పాటు సహకరించిన ఫోటోగ్రాఫర్లకు ప్రత్యేక ధన్యవాదాలు పాలకుర్తి మండల అధ్యక్షుడు నరేష్ వైద్య ధన్యవాదాలు తెలిపారు.

# అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం



**చురకలు విలేకరి, గొల్లపల్లి, మార్చి 22 :** ప్రజాసమస్యలను ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నేతలను ముందస్తు అరెస్టులతో నిర్బంధించడం అప్రజాస్వామికమని మండల బిఆర్ఎస్వి అధ్యక్షులు ఆవారి చందు అన్నారు. శనివారం హైదరబాద్ లో అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు అవారి చందు, కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అవారి చందు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో పోలీస్ లను అడ్డం పెట్టుకొని రేవంత్ రెడ్డి రాచరిక పాలన సాగిస్తున్నారన్నారు. ప్రజా సమస్యల గురించి మాట్లాడితే ముందస్తు అరెస్టు చేసి నిర్భందించడం అప్రజాస్వామికమన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే రానున్న రోజుల్లో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోడ్ల గంగాధర్,చింతకుంట శ్రీనివాస్,ఆవుల సాయి, దత్తాద్రి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఆసరాగా హిరా ఫౌండేషన్ కరీంనగర్ సేవలు

- పవిత్ర రంజాన్ మాసంలో పేదలకు సరకుల పంపిణీ
- గ్రామాల్లో మసీదుల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన
- చైర్మన్ షేక్ అబూబకర్ ఖాలీద్ తోపాటు పలువురు దాతల ఆర్థిక మద్దతు
- హిరా ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ముస్తీ ఘియాస్ మొహియుద్దీన్ వెల్లడి











**చురకలు ప్రతినిధి,కరీంనగర్, మార్చి 22 :** పేదలకు ఆర్థిక చేయూతనం దిస్తూ, వారి ముఖాల్లో కొత్త వెలుగులు తీసుకొస్తోంది హిరా ఫౌండేషన్ కరీంనగర్.. ముస్లింలు అత్యంత పర్వదినంగా భావించే పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఆ నెలంతా పండగలా భావిస్తారు. కానీ తామున్న ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఒక్కరోజు పండుగ జరుపుకోవడమే కష్టంగా భావించే పేద వర్గాలకు రంజాన్ మాసానికి సరిపడా నిత్యావసర వస్తువులను అందించి వారి ముఖాల్లో కొత్త వెలుగులు నింపుతోంది. ఈ సంస్థ... ముఖ్యంగా గ్రామీణ ప్రాం తాల్లోని పేద కుటుంబాలకు ఆసరగా నిలుస్తూ గ్రామాల్లో కొత్తగా నిర్మాణాలు, ఇప్పటికే ఉన్న మసీదుల్లో మంచినీరు తదితర మౌలిక వసతుల కల్పనకు తోడ్పాటునందిస్తోంది. సంస్థ స్థాపించిన 19 సంవత్సరాలుగా హిరా ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్ర మాలకు, ఫౌండేషన్ చైర్మన్ షేఖ్ అబూ బకర్ ఖాలీద్ తో పాటు పలు వురు దాతలు ఆర్థిక సాయం అందిస్తూ తోడ్పాటు నందిస్తున్నట్లు ట్రస్టీ ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ తెలిపారు.

**రంజాన్ మాసంలో :**

నిరు పేదలు పవిత్ర మాసంగా భావించే రంజాన్ మాసంలో పేద కుటుంబాల వారికి నెల రోజులకు సరిపడా నిత్యావసర సరకులు అందిస్తున్నారు. 2005లో సంస్థ స్థాపించినప్పటి నుంచి నేటి వరకు గత 19 సంవత్సరాల్లో ఏటా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో 2 వేల కుటుంబాలకు చేయూ తనందిస్తున్నారు.

**మస్జిద్లలో మౌలిక వసతుల కల్పన**

ప్రతి రంజాన్ మాసం పురస్కరంచుకొని గ్రామీణ ప్రాంతాల్లోని మసీదుల్లో మౌలిక వసతులను కల్పిస్తున్నారు. మసీదులే లేని గ్రామాల్లో కొత్తగా నిర్మాణాలు సైతం చేపడుతున్నారు. అంతే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోని మస్జిద్ లలో పనిచేసే ఇమామ్లకు వేతనాలందిస్తున్నారు.

**వింతంతు, దివ్యాంగులకు పింఛన్లు:**

గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద వర్గాలకు చెందిన వితంతువులు, దివ్యాంగులతో పాటు పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలను గుర్తించి నెల, నెలా కొంత మొత్తాన్ని వారికి పింఛన్లుగా అందించి వారికి ఆర్థిక చేయూత నందిస్తూ అండగా నిలుస్తున్నారు.

**ఉచిత విద్య, వసతి:**

గ్రామీణ ప్రాంతా ల్లో నివసించే పేద కుటుంబాలకు చెందిన బాలబాలికలతో పాటు, పట్టణ ప్రాంతాల్లో నివసించే పేద కుటుం బాలకు చెందిన విద్యార్థులకు ఉచిత విద్య నందిస్తు న్నారు. ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి యువతకు ఉచిత కుట్టు శిక్షణ ఇప్పిస్తున్నారు. బాలబాలికలకు విద్యతో పాటు అవసరమైన వారికి ఉచిత వసతి సౌకర్యం కల్పిస్తున్నారు.

**జకాత్ ద్వారా ఆర్థిక వెసులుబాటు :**

రంజాన్ సందర్భంగా సంపన్న కుటుంబాల వారు జకాత్ పాటిస్తారు. జకాత్ అంటే తాము సంపాదించిన దాంట్లో రెం డున్నర శాతం పేద వర్గాలకు ఖర్చు చేయాలి. ఇలా జకాత్ ద్వారా ఏటా సంస్థకు కొంత నిధులు వస్తాయని, హిరా సంస్థ చైర్మన్ సహా పలువురు దాతలు సంస్థ నిర్వహణకు ఇతోధికంగా ఆర్థిక సాయం అందిస్తున్నారని మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ తెలిపారు.

# ట్రాలి ఆటో ప్రమాదంపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 22 :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం నాగేపల్లి బస్ స్టాప్ వద్ద ట్రాలి ఆటో బోల్తా పై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ద్రిగ్భాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ఘటన పై జిల్లా కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు నాణ్యమైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశం చారు. గాయపడిన వారిని కరీంనగర్ ఆసుపత్రికి తరలిస్తుం డడంతో అక్కడి వైద్యులతో మాట్లాడారు. ప్రమాదంలో గాయపడిన వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడా లని అధికారులను ఆదేశించారు.రాత్రి ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలు ,వడగండ్ల వాన పై మంత్రి పొన్నం ప్రభాకర్ విచారం. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో రాత్రి కురిసిన భారీ వర్షాలు, వడగండ్ల వాన పై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఒక్కసారిగా వర్షం కురవడంతో పలు చోట్ల ధాన్యం తడిసిపోయిందని ,వడగండ్ల వాన వల్ల మామిడి,వరి పంటలు దెబ్బతిన్నాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి దృష్టికి తీసుకెళ్ళారు. వెంటనే అధికారులను పంపించి దెబ్బతిన్న పంటలను పరిశీలించాలని కోరారు.. పంట దెబ్బతిన్న రైతులు ఎవరు అధైర్య పడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.

# మంత్రి శ్రీధర్ బాబును విమర్శిస్తే ప్రజలు ఊరుకోరు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 22 :** మంథని నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును విమర్శిస్తే ప్రజలు ఊరుకోరని ముత్తారం మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం హెచ్చరించారు. ఈ మేరకు ముత్తారంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మంథని నియోజక వర్గంలో అన్ని విధాల అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. మతిభ్రమించి మాట్లాడుడు కాదు ముందు అభివృద్ధిని చూసి మాట్లాడాలని స్పష్టం చేశారు. గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో మంథని ఎంత అభివృద్ధి అయిందో అందరికీ తెలుసని పేర్కొన్నారు. మంథని నియోజక వర్గానికి మంత్రి నిధులు తేవడం లేదని ఆరోపణ చేయడం సరికాదని స్పష్టం చేశారు. కాళేశ్వరంలో కమిషన్లు నొక్కిన ఘనత మీదేనని అలాగే మీ హయాంలో ఇసుక లారీలను నడిపించి కమిషన్ తీసుకున్న మీరు కాదా అని ప్రశ్నించారు. చిన్న కాళేశ్వరానికి 2000 కోట్లకు పైగా మంథని పట్టణం రింగ్ రోడ్డుకు 130 కోట్లు మంథని గోదావరి నదిపై వంతెన నిర్మాణానికి 120 కోట్లు కాలేశ్వరంలో పర్యాటక అభివృద్ధికి 115 కోట్లు మంథని గంగాపురి నుండి ఓడేరు వరకు 60 కోట్లతో డబుల్ రోడ్డు 50 కోట్లతో మందంలో 100 గ్రాములు డ్రైనేజీ పనులు ఓడేడు బ్రిడ్జికి 41 కోట్లు ఖమ్మం పల్లి నుండి ఓడేడు వరకు 30 కోట్లు ఐదు కోట్లతో మాస్టర్ ప్లాన్ తో రామగిరికి పర్యాటక సిరి ఎల్మడుగు ఎకో పార్క్ అభివృద్ధికి రెండు కోట్లు గోదావరి నది తీరంలో గౌతమేశ్వర ఘాట్ తీరానికి రెండు కోట్లు అలాగే నియోజకవర్గంలో ఎన్నో సీసీ రోడ్లు వంతెనలు నిర్మించిన ఘనత నిధులు తెచ్చిన ఘనత తగ్గుతుంది అన్నారు.ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఎసి సెల్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మధ్యల రాజయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు సయ్యద్ వాజిద్ పాషా, ముత్తారం గ్రామ మాజీ సర్పంచ్ తోటి రజిత రఫీ, గోవిందుల పద్మ బక్కతట్ల వినీత్ అల్లాడి యాదగిరి గాదం శ్రీనివాస్ ఎడబోయిన సంపత్ అల్లం కుమారస్వామి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న జువ్వాడి నర్సింగరావు



**చురకలు ప్రతినిధి కోరుట్ల మార్చ్ 22 :**

కోరుట్ల పట్టణ ఐ బి గెస్ట్ హౌజ్ ఎదురుగా గల ఈద్గా మసీదులో శనివారం జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు వసీం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందులో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అందరం కలిసికట్టుగా ఉండాలని కలసికట్టుగా ఉంటే ఏదైనా సాధించవచ్చునన్నారు ఈకార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, నయీం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం అన్నం అనిల్ పుప్పాల ప్రభాకర్ ఆడెపు మధు ఎలిశెట్టి భూమారెడ్డి ఏఆర్ అక్బర్, ఎంబేరి సత్యనారాయణ చిలువేరి విజయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ అహ్మద్ అబ్దుల్ ఖయ్యూమ్, రజోజు భూమయ్య పసుల కృష్ణప్రసాద్ చిట్యాల లక్ష్మీనారాయణ వాసం అజయ్ జెట్టి లక్ష్మణ్ అమ్ముల రాహుల్ నిఖిల్ విష్ణు కాశిరెడ్డి మిట్టపెల్లి భూమేష్ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు